APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 సంచిక : 3 ఒంగోలు శుక్రవారం 5-9-2025 APTEL/25/A2326 ఎడిటర్ : నరల మురళి పేజీలు : 4 వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## దేశంలోని 40% మంత్రులపై క్రిమినల్ కేసు




న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి : బీజేపీలో 14 మంది బిలియనీర్ మినిస్టర్స్' దేశంలో దాదాపు 47 శాతం మంది మంత్రులు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రసీ రిఫార్మ్స్ (ఏడీఆర్) తన తాజా నివేదికలో పేర్కొంది. అందులో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయని చెప్పింది. ఐదేళ్ల

మిగతా 2లో

## జీఎస్టీ 2.0 దేశాభివృద్ధికి డబుల్ డోస్



### మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ : మోదీ

### జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి : జీఎస్టీ 2.0 దేశాభివృద్ధికి డబుల్ డోస్ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంస్కరణలతో మరింత ముందుగానే ఆత్మనిర్భర

మిగతా 2లో

## కూటమికు చిక్కుప్రశ్నగా చిరాగ్



న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి : బీజేపీలో 14 మంది బిలియనీర్ మినిస్టర్స్' దేశంలో దాదాపు 47 శాతం మంది మంత్రులు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని

మిగతా 2లో

## రూ.25 లక్షల వరకూ

# ఉచిత చికిత్స

### మంత్రివర్గ సమావేశం - రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం

### యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం.. పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు:... అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ

## అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ.. మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ఉచిత ఆరోగ్య బీమా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కుటుంబానికి ఏడాదికి 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందించే బృహత్తర కార్యక్రమానికి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఈ పథకానికి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా ఆరోగ్య బీమా పాలసీని అమలు చేయనున్నారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం సత్వరమే అందించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురానుంది. వీటితో పాటు పట్టణాల్లో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను జరిమానా విధించి క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. పరిశ్రమలు పెట్టే పలు సంస్థలకు ప్రోత్సాహకాలు ప్రకటించింది.

**రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స** – యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం (%జుఎ)

%ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ భేటీ అనంతరం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. రాష్ట్రంలోని పౌరులందరికీ 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించేందుకు యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకురావాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆయుష్మాన్ భారత్ – %ూవీజీూ% – డాక్టర్ %చీ=% వైద్య సేవ పథకం క్రింద హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని దాదాపు 5 కోట్లు మందికి నాణ్యమైన వైద్య సేవలు అందనున్నాయి. బీమా ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తాయి. వీటిలో తొలి 2.5 లక్షల వరకు బీమా సంస్థలే ఉచిత వైద్యం అందిస్తాయి. 2.5 లక్షల నుంచి 25 లక్షల వరకు చికిత్స మొత్తాన్ని బీమా సంస్థలు చెల్లించనుండగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వం వారికి

మిగతా 2లో

## కవిత రాజకీయ

# మానసిక సమస్య



హైదరాబాద్, ప్రజలకు చేరువ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమంలో కవిత పెద్దగా చురుకైన పాత్ర పోషించలేదనే వాదన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోనే ఉంది. కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక సంక్లిష్టమైన దశను ఎదుర్కొంటున్నారు. తండ్రి స్థాపించిన బీఆర్ఎస్ నుంచి ఆమె సస్పెండ్ అయ్యారు. బయటకు రాగానే రాజీనామా చేస్తూ హరీష్, సంతోష్ రావు, కేటీఆర్ ల తీరును ప్రజల ముందు పెట్టారు. ఒకప్పుడు బీఆర్ఎస్ లో ఎంతో ఎత్తుకు ఎదిగిన కవిత... గతంలో ఎంపీగా, ఆ తర్వాత ఎమ్మెల్సీగా కొనసాగారు. అయితే ఇప్పుడు ఆమెను పార్టీ నుంచి సాగనంపడంతో కవిత రాజకీయ ప్రయాణం సవాళ్లతో నిండిపోయింది. బీఆర్ఎస్ వదిలేయడంతో రాజకీయాల్లో.. ప్రజల్లో ఆమెకు ఉన్న స్థానం

మిగతా 2లో

## పౌరసత్వం రాకుండానే సోనియా పేరు

# ముందే ఓటర్ లిస్ట్‌లో ఎలా?

### కేసు నమోదు చేయాలని పిటిషన్

### సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ

### ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్




న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. సోనియా గాంధీ పేరును 1980లో ఓటర్ల జాబితాలో చేర్చారని, 1983లో ఆమె భారత పౌరసత్వం పొందారని పిటిషనర్? పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందే ముందు ఓటరు హోదాను పొందేందుకు నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. గురువారం


మిగతా 2లో

# జిల్లాలో యూరియా కొరతలేదు

## జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా







**ఒంగోలు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గురువారం ఆమె విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. రైతులను భయానికి గురి చేసేలా వ్యాపారులు ఎవరైనా ప్రవర్తించినా, అక్రమంగా యూరియాను నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా పీ.డీ. యాక్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, ఈ నెలాఖరుకు మరో 1,80,000 మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. యూరియాకు కొరత లేదని, వీటిని ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు నెలకు 4273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదించామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 5155 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాకు సరఫరా చేసిందన్నారు. ఇందులో 70 శాతం మార్క్ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్స్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ( ఆర్.ఎస్.కే ) వారీగా సాగైన విస్తీర్ణం, యూరియా అవసరం,

మిగతా 2లో



## విశాఖలో మరో

# పర్యాటక ఆకర్షణ

### దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన

### విశాఖలో మరికొద్ది రోజుల్లో పర్యాటకులకు థ్రిల్ పంచనున్న గాజు వంతెన

### కైలాసగిరిపై 55 మీటర్లు పొడవు కలిగిన గాజు వంతెన నిర్మాణం పూర్తి

**విశాఖపట్నం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులను పెద్దఎత్తున ఆకర్షించడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా టూరిజం రంగానికి పెద్దపీట వేస్తోంది. పర్యాటక వనరులైన సముద్ర తీరాలు, అటవీప్రాంతం, కాలువలు, నదీతీరాలు, కొండ ప్రాంతాలు, ప్రసిద్ధిగాంచిన ఆలయాలు, పురాతనమైన కట్టడాలు, సహజ సిద్ధంగా ఏర్పడిన ప్రకృతి వింతలున్న ప్రాంతాలు ఇలా వేర్వేరు చోట్ల విభిన్నమైన వాటికి మరింత గుర్తింపు తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలో విశాఖ పర్యాటకంలో కైలాసగిరి

మిగతా 2లో

(మొదటి పేజీ తరువాయి)

## దేశంలోని 40% మంత్రులపై క్రిమినల్

లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే తీవ్రమైన నేరారోపణలపై ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధించినా ఒక నెలలోపు వారి పదవిని కోల్పోయేలా కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వాత నివేదిక రావడం గమనార్హం.

27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుంచి 643 మంది మంత్రుల అఫిడవిట్లను ADR పరిశీలించింది. 302 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తేల్చింది. అందులో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, 336 మంది బీజేపీకి చెందిన మంత్రుల్లో 136 మంది (40 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 88 మంది (26 శాతం) మంది తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో 45 మంది మంత్రులు (74 శాతం) క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. వీరిలో 18 మంది (30 శాతం) మందిపై తీవ్రమైన నేరాలు ఉన్నాయి. 31 మంది డీఎంకే మంత్రుల్లో 27 మంది అంటే దాదాపు 87 శాతం మంది క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## ఉచిత చికిత్స

తిరిగి చెల్లిస్తుంది. %జుూా%లో కవర్ అయ్యే ఉద్యోగులు మినహా మిగతా వారందరికీ ఈ పథకం క్రింద వైద్య సేవలు అందజేయాలని మంత్రి వర్గం తీర్మానించింది. వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం కింద ఉన్న జర్నలిస్టులకు కూడా ఈ పథకం క్రింద వైద్య సేవలు అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రూ.25 లక్షల వైద్య సేవలకు సంబందించిన చెల్లింపులు ఈ పథకం ద్వారా 3,257 రకాల వైద్య సేవలు అందిస్తారు. గతంలో ప్రభుత్వ రంగ ఆసుపత్రుల్లో కేవలం 169 వైద్య సేవలే రిజర్వు చేయగా, ఇప్పుడు 324 వైద్య సేవలను అందజేయాలని నిర్ణయించారు. రోగి ఆసుపత్రిలో చేరిన తదుపరి ఆరు గంటల్లోపు అప్రూవల్ ఇచ్చే విధంగా ఈ %=ఖీ%లో నిబంధనను పొందుపర్చారు. 15 రోజుల్లోపు ఆసుపత్రులకు చెల్లించాల్సిన లావాదేవీల ప్రక్రియను పూర్తి చేయాలనే నిబంధనల్లో పెట్టారు. ఈ పథకం అమల్లో ఎటువంటి మోసాలు జరిగినా %ూవీజీూ% కేంద్ర ప్రభుత్వం యాంటీ ఫ్రాడ్ ప్రోగ్రామ్ ద్వారా గుర్తించి చర్యలు తీసుకునే విధంగా %=ఖీ%లో పొందుపర్చారు. ప్రతి పేషంట్?కు ఒక క్యూఆర్ కోడ్?ను ఇచ్చి ఈ పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక కంట్రోల్ రూమ్?ను ఏర్పాటు చేస్తారు. పథకం అమలు కోసం బీమా కంపెనీల నుంచి టెండర్లను పిలవడానికి తయారు చేసిన %=ఖీ% ఆమోదం కోసం ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు:** PPP నమూనా ద్వారా మొత్తం 10 వైద్య కళాశాలలను అభివృద్ధి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. 2027-28 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు జరిగే విధంగా కళాశాలల నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం కింద ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల పార్వతీపురంలలో 10 కొత్త వైద్య కళాశాలలలను అభివృద్ధి చేస్తారు.

ఫేజ్-1లో PPP పద్ధతిలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందులలో 4 వైద్య కళాశాలల అభివృద్ధి కోసం ముసాయిదా RFPలు, రాయితీ ఒప్పందాలకు ఆమోదం తెలిపారు. మిగిలిన 6 వైద్య కళాశాలల సాధ్యాసాధ్యాల నివేదిక, ముసాయిదా RFP, రాయితీ ఒప్పందాలను ఖరారు చేసిన వెంటనే ప్రీ-బిడ్ సంప్రదింపుల చేయాలని నిర్ణయించారు.

**అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ :** రాష్ట్రంలో 31.08.2025 వరకు మున్సిపాల్టీలు, అర్బన్ డెవలప్?మెంట్ అథారిటీ, సీఆర్?డీఏ పరిధిలో క్యాపిటల్ సిటీ ప్రాంతం మినహా అనధికారికంగా నిర్మించిన భవనాలు, మంజూరైన ప్రణాళికను ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్దీకరించాలని నిర్ణయించారు. 31.08.2025 నాటికి జరిగిన సర్వే ప్రకారం రాష్ట్రంలో 59,375 అనధికార నిర్మాణాలు, 49,936 డీవియేషన్సు, 10,212 అదనపు అంతస్తులు ఉన్నట్లు గుర్తించి వీటిన్నింటినీ క్రమబద్దీకరించడానికి ప్రతిపాదనలకు ఆమోదించారు.

**మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్:** రాజధాని ప్రాంతంలో రత్నాలు, ఆభరణాల పార్క్ ఏర్పాటు చేసేందుకై గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో 78.01 ఎకరాల విస్తీర్ణంలో "మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్"ను ప్రారంభించే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదించింది. ఇటీవల జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో చర్చించి ఆమోదించిన పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పెట్టుబడులకు సంబంధించి 11 పాలసీలను మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చిత్తూరు జిల్లాలో రెండు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదించింది. మదర్ డెయిరీ ఫ్రూట్ సంస్థ ద్వారా రూ.425 కోట్లు, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.750 కోట్లు పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. మడకశిరలోహెచ్?ఎఫ్?సీఎల్ సంస్థ 1197 కోట్లు పెట్టుబడులు పెడుతూ పరిశ్రమ నెలకొల్పేందుకు మంత్రివర్గం ఆమోదించింది. వీటితోపాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ఆమోదం తెలిపింది. మంత్రాలయం, అమరావతి, విశాఖలో స్టార్ హోటళ్ల ఏర్పాటునకు గ్రీన్? సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే ముసాయిదా బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రవాణా వాహనాలపై గత ప్రభుత్వం వేసిన గ్రీన్ టాక్స్ తగ్గించే ముసాయిదా బిల్లుకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణకు అంగీకారం తెలిపారు. ప్రకాశం బ్యారేజీ ముందు ప్రాంతంలో ఇసుక తీసేందుకు డీసిల్టింగ్ పేరిట కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పట్టణాల్లో 2 సెంట్లు, రూరల్? ప్రాంతంలో 3 సెంట్లు కేటాయించే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. గిరిజన ప్రాంతవాసులు వాడే 5 కేజీల సిలిండర్లను 14.2 సిలిండర్లుగా మార్చి దీపం 2 పథకంలో సబ్సిడీలు ఇవ్వాలని నిర్ణయించారు.

**కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని 4 శ్లాబుల నుంచి 2 శ్లాబులుగా తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ అభినందనలు తెలిపింది. గుంటూరు జిల్లా తురకపాలెంలో కొత్త రకం జ్వరంతో మరణాలు జరగడంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. జాతీయస్థాయిలో ప్రఖ్యాత వైద్య నిపుణులను పిలిపించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు. తురకపాలెంలో ప్రజలకు ఎలాంటి వైద్యం కావాలన్నా అందించేందుకూ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రివర్గం హామీ ఇచ్చింది.

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు:** భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది. తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై సహచరులతో చంద్రబాబు చర్చించారు. సుగాలి ప్రీతి కేసు ప్రస్తావించిన సీఎం: సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు సీబీఐకి అప్పగించిన విషయాన్ని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. కుటుంబానికి అండగా నిలిచినందుకు రాజకీయంగా తనని టార్గెట్ చేస్తున్నారని పవన్ కల్యాణ్? ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని వెల్లడించారు.

యూరియా నిల్వలపైన జరుగుతున్న దుష్ప్రచారం పైనా చర్చించారు. రాష్ట్రంలో ఎరువులు ఇబ్బందులు లేకండా చేసుకున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. సమస్య లేకుండా చేసుకున్నా సరైన సమయంలో వైఎస్సార్సీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో ఇకపై ఇలాంటి దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చ జరిగింది.

## జీఎస్టీ 2.ం దేశాభివృద్ధికి డబుల్

భారత్ సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారితో సమావేశమైన ప్రధాని మోదీ, టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు దారి చూపాలని సూచించారు. స్వదేశీ వస్తు వినియోగం, మేడిన్ ఇండియాను విద్యార్థి దశలోనే నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. జీఎస్టీ శ్లాబ్?ల హేతుబద్ధీకరణతో వ్యాపార నిర్వహణ సులభతరమై, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. వోకల్ ఫర్ లోకల్ నినాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయని ప్రధాని తెలిపారు. ఒక్కతాటిపై నడిచే సమాఖ్య వ్యవస్థ మరింత బలపడుతుందని, అభివృద్ధి చెందిన దేశం కోసం ఈ సంస్కరణలు ఎంతో కీలకమన్నారు. స్వదేశీ డే, స్వదేశీ వీక్ ను పండుగగా నిర్వహించుకోవాలని చెప్పారు. "మేడిన్ ఇండియాపై చిన్నాపెద్దా అందరూ ఆలోచించాలి. గాంధీజీ నినాదం స్వదేశీ. దాన్ని అందరం అమలుచేద్దాం. మన దేశంలో పుట్టిన, తయారైన వస్తువు ఏదైనా సరే మన దేశ కార్మికుల శ్రమతో తయారైనది, మన దేశ మట్టిలోని సువాసనతో నిండుకొని ఉన్నది నా దృష్టిలో స్వదేశీ. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. స్వదేశీ డే, స్వదేశీ వీక్‌ను పండుగగా నిర్వహించుకోవాలి. దేశీయ ఉత్పత్తిదారులను మనమే గౌరవించాలి, ఆదరించాలి. ప్రతి వ్యాపారి తన దుకాణం ముందు స్వదేశీ అని బోర్డు పెట్టాలి. దేశభక్తి, ఆత్మగౌరవం, స్వయంసమృద్ధితో దేశాన్ని ముందుకు నడిపిద్దాం. మనదేశంలో తయారైన వస్తువులే వాడుతున్నామని గర్వపడాలి. 'హర్ ఘర్ స్వదేశీ, ఘర్‌ఘర్ స్వదేశీ' నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలి. గాంధీజీ ఇచ్చిన 'స్వదేశీ' నినాదం అందరం పాటిద్దాం. 'స్వదేశీ' విధానంతోనే మరింత స్వావలంబన సాధించగలం."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఆ రూ.లక్ష కోట్లు మనవద్దే ఉంటే మంచి బడులు నిర్మించవచ్చు : దీపావళికి ముందే ప్రజలకు ఆనందం వచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని, జీఎస్టీ సంస్కరణలతో పౌరుల జీవన నాణ్యత మెరుగుపడుతుందన్నారు. హెయిర్‌పిన్నులు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలని చెప్పారు. వంటనూనెల దిగుమతి కోసమే రూ.లక్ష కోట్లు పైగా విదేశీలకు వెళ్తోందని, ఆ రూ.లక్ష కోట్లు మనవద్దే ఉంటే మంచి బడులు నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు.

**ఆన్‌లైన్ గేమింగ్‌లో భారీ ఉద్యోగ అవకాశాలు :** 'చంద్రయాన్ విజయంతో సైంటిస్టులు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకున్నది. యువత గ్యాంబ్లింగ్ బారినపడకుండా చర్యలు చేపట్టాం. సరైన పద్ధతిలో వెళ్తే ఆన్‌లైన్ గేమింగ్‌లో మనం ఆధిపత్యం చెలాయించగలం. ఆన్‌లైన్ గేమింగ్‌లో భారీ ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## కూటమికు చిక్కుప్రశ్నగా చిరాగ్

అసోసియేషన్ ఫర్ డెమొక్రసీ రిఫార్మ్స్ (ఏడీఆర్) తన తాజా నివేదికలో పేర్కొంది. అందులో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయని చెప్పింది. ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే తీవ్రమైన నేరారోపణలపై ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధించినా ఒక నెలలోపు వారి పదవిని కోల్పోయేలా కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వాత నివేదిక రావడం గమనార్హం.

27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుంచి 643 మంది మంత్రుల అఫిడవిట్లను ADR పరిశీలించింది. 302 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తేల్చింది. అందులో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, 336 మంది బీజేపీకి చెందిన మంత్రుల్లో 136 మంది (40 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 88 మంది (26 శాతం) మంది తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో 45 మంది మంత్రులు (74 శాతం) క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. వీరిలో 18 మంది (30 శాతం) మందిపై తీవ్రమైన నేరాలు ఉన్నాయి. 31 మంది డీఎంకే మంత్రుల్లో 27 మంది అంటే దాదాపు 87 శాతం మంది క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## మానసిక సమస్య

బలహీనంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్త పార్టీ పెట్టినా ఆమెకు ప్రయోజనం ఉండదన్న వాదన విశ్లేషకుల నుంచి వినిపిస్తోంది. చాలా మంది వెతుకుతున్నది దీనికోసమే.. -ప్రత్యక్ష ఎన్నికల్లో బలహీనత కవిత ఇప్పటివరకు ప్రత్యక్ష ఎన్నికల్లో ఆశించినంత విజయం సాధించలేకపోయారు. నిజామాబాద్ ఎంపీగా ఓటమి తరువాత, ఆమె తిరిగి ఎమ్మెల్సీ మార్గం ఎంచుకోవడం ఆమె రాజకీయ బలహీనతను సూచిస్తుంది. తెలంగాణ వంటి రాష్ట్రంలో ప్రజల నుంచి నేరుగా గెలిచిన నాయకులకు ఉండే గౌరవం, ప్రాబల్యం ఆమెకు దక్కడం లేదనే అభిప్రాయం ఉంది. - ఉద్యమంలో పాత్రపై ప్రశ్నలు తెలంగాణ ఉద్యమంలో కవిత పెద్దగా చురుకైన పాత్ర పోషించలేదనే వాదన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోనే ఉంది. ఉద్యమ సమయంలో కీలక బాధ్యతలు తీసుకోకపోవడం వల్ల.. పార్టీలోని కార్యకర్తలకు ఆమె పట్ల ఆశించిన సానుభూతి, మద్దతు లేదనే భావన బలంగా కనిపిస్తోంది.

## ముందే ఓటర్ లిస్ట్‌లో ఎలా?

అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా పిటిషన్?పై వాదనలు ఆలకించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 10న తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ పిటిషన్‌ను న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా భారత పౌరురాలు కావడానికి ముందే ఆమె ఓటు ఎలా వేయగలిగారనే దానిపై విచారణ చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు అనిల్ సోని, పవన్ నారంగ్ ఫిర్యాదుదారుడి తరపున హాజరయ్యారు. ఫిర్యాదు ప్రకారం, మొదట ఇటాలియన్ పౌరురాలు అయిన సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 5 కింద భారతీయ పౌరురాలు అయ్యారు. అయితే ఆమె పేరు 1981-82 నాటికే న్యూదిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో కనిపించింది. ఆ సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల గురించి ప్రశ్నలు తలెత్తాయి.

## విశాఖలో మరో పర్యాటక

అలరించడానికి గతంలో టీడీపీ పాలనలో రోప్‌వే అందుబాటులోకి తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ సర్కార్ ఐదు సంవత్సరాలు కైలాసగిరిని పట్టించుకోలేదు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా ఏర్పాటు కాలేదు. ఇటీవలే వీఎంఆర్డీఏ స్కై సైక్లింగ్, జిప్‌లైనర్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు పర్యాటకులను మరింత ఆకర్షించడానికి తేలియాడే గాజు వంతెన సైతం మరికొద్ది రోజుల్లో అందుబాటులోకి తేనుంది.

**దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన :** విశాఖలో మరికొద్ది రోజుల్లో గాజు వంతెన పర్యాటకులకు థ్రిల్ పంచనుంది. మహా విశాఖ ప్రాంత నగరాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కైలాసగిరిపై 55 మీటర్లు పొడవు కలిగిన గాజు వంతెన నిర్మాణం పూర్తి అయింది. ఒకేసారి 100 మంది నిలబడే సామర్థ్యంతో దీనిని నిర్మించినా భద్రత దృష్ట్యా ఒకసారికి కేవలం 40 మందికి మాత్రమే అనుమతిస్తారు. నడిచేందుకు దేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెనగా ఇది పేరొందింది. **బ్యాచుల వారీగా నడకకు అవకాశం :** 55 మీటర్ల ఈ గాజు వంతెన పీపీపీ పద్ధతిలో రూపుదిద్దుకుంది. నిర్దేశిత రుసుము చెల్లించి గాజు వంతెన పై బ్యాచుల వారీగా నడకకు అవకాశం కల్పిస్తారు. అత్యంత దృఢమైన గాజు పలకల అమరికతో ఇది రూపొందింది. దీనిపై నడిచేటప్పుడు పర్యాటకులకు గాలిలో తేలియాడే అనుభూతిని కలుగుతుంది. పెద్దలతో పాటు పిల్లలు కూడా ఆస్వాదించేందుకు వీలుగా భద్రతా ప్రమాణాలు ఏర్పాటు చేశారు. గాజు వంతెనపై నడుచుకుంటూ సెల్ఫీలు దిగేందుకు కూడా అవకాశం కల్పించారు. "మొత్తం 10 కోట్ల రూపాయల వ్యయంతో ఈ గాజు వంతెన నిర్మించాం. పెద్దలతో పాటు పిల్లలు కూడా ఆస్వాదించేలా భద్రతా ప్రమాణాలు పాటించాం. దీన్ని నిర్మించడానికి దాదాపుగా 8 నెలల సమయం పట్టింది. దీన్ని జూన్ నెలలోనే అందుబాటులోకి తేవాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల వల్ల తీసుకురాలేకపోయాం. దీనిపై నడిచేటప్పుడు ఇది గాలిలో ఊగుతున్న అనుభూతి కలుగుతుంది. సుత్తితో కొట్టినా ఈ గ్లాస్ పగలదు. పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ సేఫ్టీ గార్డ్స్? అందుబాటులో ఉంటారు." - రాజేష్, గాజు వంతెన నిర్వాహకుడు గతంలో కైలాసగిరిపై టైటానిక్ వ్యూ పాయింట్ ఉండేది. అక్కడి నుంచి చూస్తే సముద్రం అద్భుతంగా కనిపిస్తుంది. ఈ దృశ్యాన్ని చూడటానికే ఇక్కడికి సందర్శకులు వచ్చేవారు. అది ఆ తర్వాత శిథిలమైంది. ప్రస్తుతం దాని స్థానంలో తేలియాడే గాజువంతెన నిర్మాణం అందుబాటులోకి రానుంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు : ఒడిశా, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల నుంచి వచ్చే సందర్శకులు విశాఖలోని జిప్?లైనర్, స్కైసైక్లింగ్, రోప్‌వే, అద్దాల ఏసీ రైలుబండికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. వీటి ద్వారా వీఎంఆర్డీఏకు ఆదాయం కూడా సమకూరుతోంది. ఇప్పుడు కొత్తగా గాజు వంతెన ఏర్పాటైతే పర్యాటకుల సంఖ్య మరింత పెరగనుంది. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవనున్నాయి.

**ఏపీలో తొలిసారిగా ఏర్పాటు :** తేలియాడే గాజు వంతెన దక్షిణ భారతదేశంలో కేరళలో ఉంది. ఏపీలో తొలిసారిగా విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెనగా నిలవనుంది. దీనిపైకి ఎక్కిచూస్తే చుట్టూ ఎత్తైన కొండలు, కింది భాగంలో లోయ, కనుచూపు మేరలో సాగరం కనిపిస్తాయి. కొత్త లోకంలో విహరిస్తున్నట్లు, గాల్లో తేలియాడుతున్న భావన సందర్శకులకు కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.

## జిల్లాలో యూరియా కొరతలేదు

ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని ఆమె చెప్పారు. ఈ విషయంలో మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ - పంట, ల్యాండ్ రికార్డ్స్, రైతుల ఆధార్ కార్డు వివరాల ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని చెప్పారు. ఏదైనా ఆర్.ఎస్.కె.లో అవసరం కన్నా తక్కువ నిల్వలు ఉంటే సమీపంలోని ఆర్.ఎస్. కె. నుంచి తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.ఎస్.కే., ప్రైవేటు షాపుల వద్ద పంపిణీ చేసే సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలతో పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం పంపిణీ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉన్న ప్రాంతంలో పోలీసులను కూడా పెట్టాలని ఆమె చెప్పారు. ప్రైవేటు డీలర్లతో జిల్లాస్థాయిలో తాను కూడా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. యూరియా అందటంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేలా కలెక్టర్ కార్యాలయంలో 83310 57078 నంబరుతో ప్రత్యేక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

### ఆక్రమణలపై అందరు ఐక్యంగాల
## చర్యలు తీసుకోవాలి
### అధికారులతో ఎమ్మెల్యే ఉగ్రనరసింహ రెడ్డి



**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి**

కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మునిసిపల్ శాఖల సమన్వయ సమావేశం గురువారం జరిగింది. కనిగిరి పరిధిలోని వాటర్ బాడీస్ మరియు ట్యాంకులు ఆక్రమణలకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డియస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ , ఇరిగేషన్ డిఇ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా పెద్ద చెరువు అలుగు వాగు ప్రాంతాలలో జరిగిన ఆక్రమణలను గుర్తించి, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించి ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలని తీర్మానించారు. అలాగే వాగు ఫ్లో ను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఆ మార్గంలో ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని అధికారులు నిర్ణయించారు.

## ఐఎంఏ అధ్యక్షునిగా డాక్టర్ బి సురేష్



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఐఎంఏ అధ్యక్షునిగా డాక్టర్ బి సురేష్ ఎంపిక అయ్యారు. బుధవారం వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో ఐ ఎం ఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్)కందుకూరు బ్రాంచ్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా డా.బి.సురేష్ ను ఎంపిక చేసారు. కార్యదర్శిగా డా.జి.వెంకటేష్ ను ఎంపిక చేసారు ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యులు అందరూ పాల్గొని తమ మద్దతు తెలియజేసి కమిటీ అభ్యున్నతికి ముందుండి సహకరించాలని అభిప్రాయపడ్డారు దీనికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ డాక్టర్స్ నాయకులు చౌదరి పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్-నబీ శుభాకాంక్షలు ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** మీలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రవక్త హజ్రత్ మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినం సందర్భంగా వారు బోధించిన నిజాయితీ, దయ, సమానత్వం వంటి విలువలు సమాజానికి మార్గదర్శకాలు. ఈ మిలాద్ ఉన్-నబీ పర్వదినం సందర్భంగా, మనమంతా ఆ విలువలను పాటిస్తూ, శాంతి, సామరస్యం వెల్లివిరిసే సమాజాన్ని నిర్మించుకుందాం. ఈ పవిత్రమైన రోజున, ముస్లిం సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సీ కాలనీలో ఉచిత వైద్య శిబిరంబి .. వైద్య అధికారి డాక్టర్ వీరబాబు**



**మర్రిపూడి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ప్రజలకి చేరువ బిమండల కేంద్రమైన మర్రిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారి డాక్టర్ వీరబాబు కోరారు,గురువారం మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని వీరబాబు తెలిపారు, ఈ సందర్భంగా 25 మంది జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు,జ్వరం వచ్చిన రెండు రోజుల్లో రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు, అదేవిధంగా జరపీడుతులకు సూచనలు ఇచ్చారు,సీజనల్ వ్యాధుల్లో ప్రధానమైన జ్వరం,జలుబు,దగ్గు లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు, ముఖ్యంగా పాత టైర్లు, తొట్లు శుభ్రంగా ఉంచాలన్నారు,కాచి చల్లార్చిన నీళ్లను తాగాలన్నారు, అంతకుముందు హాస్పటల్లో 80 మందికి పైగా వైద్య పరీక్షలు చేయడం జరిగింది అన్నారు, సగం మందికి పైగా జరపీడుతలేనని వీరబాబు తెలిపారు, 60 మంది పైగా రక్త పరీక్షలు నిర్వహించన్నారు.

## కార్మికులకు కనీస వేతనం
# 26 వేల రూపాయలు ఇవ్వాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి డిమాండ్**



**కనిగిరి ప్రజలకు చేరువప్రతినిధి :** కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి అన్నారు. పిసీ పల్లి మండల సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జి స్టీఫెన్ అధ్యక్షతన జరిగింది .ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేసే ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాలని , కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమ దోపిడి గురికాకుండా సమాన పనికి సమానవేతనివ్వాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన విధంగా అంగన్వాడీలకు వేతనాన్ని పెంచాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆశ వర్కర్లకు వేతనాల పెంచాలన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లైసెన్స్ నుండి ఆటోలు లేని ప్రతి ఆటో కార్మికులకు ష్యూరిటీ లేని బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది అన్నారు . నవంబర్లో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి అంగన్వాడి, ఆశ ,ఆటో ,108, తాపీ, రంగాల నుండి పాల్గొన్నారు, రామలక్ష్మి ,విజయ,రసూల్, చీమలదిన్నె శివ, నాగేశ్వరావు ,తదితరులు పాల్గొన్నారు.

## మితికేల వారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల





**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** చెన్నై నవలూరు లో మితికేల వరుణ్ కుమార్, శ్రీమతి రమ్య గార్ల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. కొత్త ఇంట్లో వారు సంతోషంగా, సుఖ సంతోషాలతో ఉండాలని, ఎల్లప్పుడూ ఆనందం,శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గృహప్రవేశం వేడుకలో మూడమంచు వెంకటేశ్వర్లు,మేకల శ్రీనివాస్ యాదవ్,మితికాల వరుణ్ కుమార్, మితికేల గురవయ్య,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,గొబ్బిళ్ళ శ్రీనివాసులు యాదవ్,పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్ రెడ్డి,అద్దంకి రమణయ్య,పులి మాల్యాద్రి రెడ్డి, షేక్ గౌస్ బాషా,బోర్రాజు రమణయ్య,పెరుగు సుబ్బరామయ్య,రేగలగడ్డ నరసింహులు,మితికాల రామకృష్ణ,మితికాల బాల గురవయ్య,కందుల కిషోర్ రెడ్డి, కొప్పాళ నరేంద్ర రెడ్డి, మితికాల నరేంద్ర, మితికాల రామతీర్థం, మితికాల గురునాధం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. స్థానిక టి. ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరులో రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ ఆఫీసర్ సయ్యద్ షాలిమా సుల్తానా ఆధ్వర్యంలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాధుల నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు రీజనల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి. కిరణ్ డాక్టర్. పి ప్రసాద్ దర్మటాలజిస్ట్ ,ఏరియా హాస్పిటల్, పి. స్టాలిన్ కన్సల్టెంట్ ఐ. సి. టి. సి ఏరియా హాస్పిటల్, వి. సునీత కే. లావణ్య ఎయిడ్స్ కంట్రోలర్ ప్రోగ్రామింగ్ స్టాఫ్ వారి యొక్క సందేశాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే హజరతయ్య ఆధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ షేక్ నాగూర్ వలి తెలిపారు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు


**కనిగిరి డియస్పి సాయి ఈశ్వర్ యస్వంత్**



**(కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి)**

కనిగిరి నియోజకవర్గం స్థాయిలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని కనిగిరి డియస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని ఎరువుల దుకాణాల యజమానలు మరియు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పుడు పంటలు వేసే సమయం కాబట్టి రైతులకు ఎరువులమందులైన యూరియా ఇతర ఎరువుల మందులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎవరైనా కావాలని ఎరువుల కొరత సృ ష్టిం చిన. దుకాణాల యజమానులు నిబంధనలను పాటించకపోయిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కోండ్రు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న
# దద్దాల మంజు భార్గవి



**(కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి)**

పీసీపల్లి మండల కేంద్రం విజయనగర్ కాలనీ న్యూ అపోస్టో లిక్ చర్చి నందు కోండ్రు కాంతారావు,సువార్తమ్మ గార్ల జేష్ఠ పుత్రుడు కిరణ్ వెడ్స్ ఝాన్సీ రాణి ల వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గ సతీమణి దద్దాల మంజు భార్గవి పాల్గొని వదు వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, కొండ్రు నరసింహ,పరిమి వెంకటేశ్వర్లు చౌదరి, ఎర్రం రెడ్డి మోహన్ రెడ్డి, సేలం సుదర్శన్,పడుచూరి రమేష్ గౌడ్, గుంటగాని భాస్కర్, వెన్నం దివ్య, గాలి నాగేశ్వరరావు, పెరి కల వెంకటేశ్వర్లు, నడికట్టు వెంకటరెడ్డి, బలసాని మోహన్ రావు, కేతినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దూర్వ అలంకరణలో
# స్వయం భూ గణపతి



**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

స్వయం భూ విఘ్నేశ్వర దేవాలయాలు అన్నింటిలో సుప్రసిద్ధమైన, అతి పురాణ చరిత్ర గల అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ శ్రీ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం స్వామి దూర్వ అలంకరణలో ప్రదోష వేళలో దర్శనమిచ్చారు. వేకువ జామునే స్వామికి పురుష సూక్త విధానంలో పంచామృతములు, నారికేళ ... వివిధ ఫలోదక అభిషేకములు అనంతరం దూర్వ, చందన, విభూది, పసుపు, కుంకుమ అలంకారములు జరిపినట్లు ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణమూర్తి తెలియజేశారు. నవరాత్రుల్లో శ్రీ గణేశుడు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తూ భక్తుల సంకల్పాన్ని నెరవేరుస్తూ కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెందినట్లు పురాణాలు చెబుతున్నాయి.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు
# దరఖాస్తు చేసుకోవాలి



**(పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి )**

పొన్నలూరు ప్రభుత్వం జూనియర్ కళాశాల లో గెస్ట్ అధ్యాపకునిగా పనిచేయుటకు అర్హతకలిగిన వారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పిన్సిపాల్ జి. రాజేంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించేందుకు 50% మార్కులతో గుర్తింపు పొందిన యూనివర్శిటి నుంచి పోస్ట్ జ్య మేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 09.09.25 (మంగళూరు) లోగా తమ పూర్తి బయోడేటాతో కళాశాలలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న
# ఇరువురి అరెస్ట్

**ద్విచక్ర వాహనం గంజాయి సీజ్.. ఎస్సై బి సతీష్**




**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి :** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై బి సతీష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు చీడికాడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ,సిబ్బంది కలసి చీడికాడ మండలం , కోణం గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా ఈనెల మూడవ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో ఇద్దరు యువకులు గుడివాడ గ్రామం వైపు నుండి ఒక మోటార్ సైకిల్ పై వచ్చుచూ పోలీస్ లను చూసి మోటార్ సైకిల్ వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని పట్టు కొన్నట్లు తెలిపారు. విశాఖపట్నం అక్కయ్యపాలెం నందగిరి నగర్ కు చెందిన విద్యార్థి గోగాడ హరి సంపత్ ( 20) విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీకి చెందిన రేవాడ కిరణ్ ( 20) లు పెదబయలు సమీప ఒరిస్సా రాష్ట్రము నుండి 3 కేజీ ల గంజాయి కొని తరలిస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 3 కేజీ ల గంజాయి రెండు సెల్ ఫోన్లు , ఒక మోటార్ సైకిల్ స్వాదిన పరచు కొని 4.09.2025 దిన చోడవరం కోర్టు తరలించగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు.

## ఎరువుల పంపిణీపై
# విజిలెన్స్ పర్యవేక్షణ



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి :** చీడికాడ మండలంలో ఎరువుల పంపిణీ పై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చీడికాడ వ్యవసాయ అధికారిని ఏ కృష్ణవేణి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చీడికాడ మండలానికి 200 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని ఇప్పటివరకు 12 మెట్రిక్ టన్నులు ప్రతి రైతు భరోస కేంద్రానికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. రెండవ విడత జైతవరం, కండివరం, జి కొత్తపల్లి చుక్కపల్లి, అర్జునగిరి,బైలపూడి, చీడికాడ రైతు సేవ కేంద్రాలకు 72 మెట్టుకు టన్నులు కేటాయించడం జరిగిందని. మిగిలిన రైతు సేవ కేంద్రాలకు ఈ వారంలో యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల్లో ఎరువుల సరఫరాకు వ్యవసాయ సహాయకులు మహిళా పోలీస్ గ్రామ రెవెన్యూ అధికారి ఒక టీం గా ఏర్పరిచి వారి ద్వారా రైతులకు ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎరువుల సరఫరాపై ఏమైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో ఎంఆర్ఓ ఎస్సై వ్యవసాయ అధికారిని కి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. మండలంలో సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు సరఫరా జరుగుతుందని రైతన్నలు ఇబ్బందులు పడాక్కర్లేదని రైతుల సాగును బట్టి ఉన్నతాధికారులకు తెలియజేసి ఎరువులను రప్పించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు రైతు సేవ కేంద్రాలు ఎదుగుల డీలర్ల గోదాములను పర్యవేక్షించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని విజిలెన్స్ టీం పర్యవేక్షణలో ఎక్కడ ఎరువులు అవకతవకలు జరగకుండా రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కనిగిరిలో కుక్కలవేట

**కుక్కలను తీసుకెళ్లి నల్లమలఫారెస్ట్ లో వదిలిన మున్సిపాలిటీ అధికారులు**

**కుక్కలపట్టివేతను అడ్డుకుంటే కఠినచర్యలు తీసుకుంటాం**

**కనిగిరి మున్సిపల్ కమీషనర్ : కృష్ణమోహన్ రెడ్డి**



**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** నిగిరి పట్టణంలో వీధి కుక్కల సంచారం ఎక్కువ కావడంతో ప్రజలు మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గురువారం పట్ట ణంలోని ఇందిరాకా లని, బి.సి కాలని, పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్క లను పట్టివేతకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లా డుతూ శునకాల బెడద కారణంగా శునకాలను పట్టే రెండు టీమ్ లను పిలిపించామన్నారు. ప్రజలు తమ వీధుల్లో కుక్కల బెడద ఉన్నదని ఫిర్యాదు చేయడంతో పట్టివేత కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రత్యేక దళాల ద్వారా 180 శునకాలను పట్టించి నల్లమల అడవిలో వదిలి వేయనున్నట్లు తెలిపారు. కుక్కలను పట్టుకొనుటకు కొంతమంది అడ్డుపడుతున్నారని పట్టుకునే టీమ్ లను ఇబ్బందులు పెడితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో కుక్కల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆయా సచివాలయాల శానిటరీ సెక్రెటరీలకు తెలియ చేయాలన్నారు. కావున మన పట్టణం %-% మన బాధ్యతగా భావించి ప్రజలు సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మధుడికే నో చెప్పిన హీరోయిన్!



ఒకరు కాదు..ఇద్దరు కాదు ఏకంగా 65 మందిని ఆ పాత్ర కోసం పరిశీలించారు. అలా ఒక రోజు టబు గుర్తు కొచ్చింది. ఆమె అడ్రస్ కనుక్కొని కృష్ణవంశీ ముంబై వెళ్లారు. నాగార్జున–టబు జంటగా కృష్ణవంశీ తెరకెక్కించిన రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా నిన్నే పెళ్లాడతా అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. కింగ్ క్లాసిక్ హిట్స్ లో ఇదొకటి. నాగ్–టబుల రొమాంటిక్ లవ్ ట్రాక్ అద్భుతంగా పండింది. కృష్ణవంశీ టేకింగ్, సందీప్ చౌతా సంగీతం సినిమాను విజయ పథంలో నడిపించాయి. సినిమాలో ప్రతీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోయేదే. ఇక సినిమాలో హీరోయిన్ ఎంపిక విషయంలో పెద్ద కసరత్తులే జరిగాయి. హీరోయిన్ కోసం ముంబై, మద్రాస్ లో ఆడిషన్ నిర్వహించారు. ఒకరు కాదు..ఇద్దరు కాదు ఏకంగా 65 మందిని ఆ పాత్ర కోసం పరిశీలించారు. అలా ఒక రోజు టబు గుర్తు కొచ్చింది. ఆమె అడ్రస్ కనుక్కొని కృష్ణవంశీ ముంబై వెళ్లారు. అప్పటికే టబు బిజీగా ఉంది. దీంతో వంశీ ఆమెకు రోడ్డు మీదనే కథ చెప్పారు. సినిమా థీమ్ ఆమెకు నచ్చడంతో వెంటనే ఒకే చెప్పారు. ఆ తర్వాత మద్రాస్ లో పూర్తి కథను చెప్పి ఒప్పించారు. ఇది అందరికీ తెలిసిన వాస్తవం. కానీ ఈ సినిమాలో టబు పాత్రలో నటించాల్సిందే ఆమె కాదు అందాల మీనా అన్న సంగతి తాజాగా వెలుగులోకి వచ్చింది. ముందుగా ఆ పాత్ర కోసం కృష్ణవంశీ మీనాను అడిగారు. కానీ ఆమె నో చెప్పారు. ఆసినిమాకు మీనాను 60 రోజులు డేట్లు అడిగారుట. అన్ని రోజులైతే తాను కేటాయించలేనని చెప్పారు. 15 రోజుల డేట్లు అడ్జస్ట్ చేయగలనని చెప్పారు. అప్పటికే తాను పూర్తి చేయాల్సిన సినిమాలు చాలా ఉండటంతో అప్పుడలా చెప్పక తప్పలేదన్నారు మీనా. లేదంటే ఆ పాత్రలో తానే నటించాలని గుర్తు చేసుకున్నారు. ఏదీ ఏమైనా? ఓ గొప్ప అవకాశాన్ని మీలా కోల్పోయారు. ఈ విషయాన్ని ఆమె కూడా సక్సెస్ తో తర్వాత ఆలోచించినట్లు చెప్పుకొచ్చారు. %గూశ్రీంశీ =ఝుఎ% – ఫ్రాంఛైజీ క్రేజ్‌తో హారర్ సినిమా హవా లవ్ ట్రాక్ ఓ వండర్: కొన్ని కొన్ని సినిమాలు కొందరికే రాసి పెట్టి ఉంటాయని..అలా ఆ సినిమా టబుకు రాసి పెట్టి ఉందన్నారు. ఆ పాత్రలో టబు ఎంతో బాగా నటించదని..సహజ నటనతో ఆకట్టుకుందన్నారు. ఇందులో టబు మహా లక్ష్మి పాత్రలో అభినయించింది. శీను పాత్రలో నాగార్జున అంతే అద్భుతంగా నటించారు. శీను అంటే మహాలక్ష్మి వల్లమాలిన ప్రేమ. ఇద్దరి మధ్య లవ్ ట్రాక్ హైలైట్. ఈ సినిమాతోనే నాగార్జున అమ్మాయిల కలల రాకుమారుడిగా మారారు. గ్రీకు వీరుడు పాట అప్పట్లో ఓ సంచలనం. టబు తన అందచందాలతో యువతను కట్టిపడేసింది. ప్రతీ ఫ్రేమ్ లోనూ ఈ జంట చూడ ముచ్చటగా ఉంటుంది.

# కన్ను మూస్తే నీ రూపం.. ఎవరే అతగాడు?



కనులు తెరిచినా కనులు మూసినా కలలు ఆగవేల.. నిజము తెలిసినా కలని చెప్పినా మనసు నమ్మదేల.. ఎదుటే ఎప్పుడు తిరిగే వెలుగా .. ఇదిగో ఇపుడె చూసా సరిగా.. ఇన్నాళ్ళు నేనున్నది ...నడిరేయి నిదురలోన...!! –ఆనందం– సినిమాలోనిది ఈ క్లాసిక్ సాంగ్. దేవీశ్రీ మైండ్ బ్లాక్ చేసే సంగీతం ఇచ్చారు. అందుకే ఆ ట్యూన్ ఇప్పటికీ గుండెల్లో మార్మోగుతుంది) పాపం.. పాప పాయల్ సన్నివేశం ఇలానే ఉంది మరి. ఇలాంటి కష్టం పగోడికైనా రాకూడదు. అలా గోడ వాలుగా వాలిపోయే పగటిపూటే కలలు కంటోంది. అన్నట్టు ఆ కలలో ఎవరు కనిపిస్తుంటారు? అంటే.. ఇంకెవరు..? తన పంజాబీ మామ కం ప్రియుడు కనిపిస్తాడని ఇట్టే అభిమానులు కనిపెట్టేస్తారు. నో యువర్ హ్యాపీనెస్ అంటూ డీప్ డ్రీమ్ లోకి వెళ్లింది మరి. ఇంతకుముందు తన ప్రేమికుడితో కలిసి ఉన్న ఫోటోషూట్లతో తాను ఒంటరిని కాదని ఎప్పుడూ కలల లోకంలో విహరిస్తుంటానని చెప్పకనే చెప్పింది. ఇక పాయల్ కెరీర్ అంతంతమాత్రంగానే ఉన్నా టాలీవుడ్ లో కొత్త దారులు వెతకడంలో సక్సెసవుతోంది. ఇప్పటికే ఆర్.ఎక్స్ 100 దర్శకుడితో మరో సినిమాకి కమిటైంది. యాంజెల్ అనే ఓ తమిళ చిత్రంలోనూ నాయికగా నటిస్తోంది. పలు చిత్రాల్లో ఐటెమ్ నంబర్లకు సంతకాలు చేయనుందని సమాచారం.

# టైసన్ నాయుడు రిలీజ్‌పై శ్రీనివాస్ ఏమన్నారంటే..



టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం కెరీర్లో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం కెరీర్లో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. తెలుగు సూపర్ హిట్ సినిమా ఛత్రపతిని బాలీవుడ్ లో రీమేక్ చేయడానికి తన ప్రైమ్ టైమ్ మూడేళ్లను వృధా చేసుకున్న శ్రీనివాస్ ఆ సినిమాతో దారుణమైన డిజాస్టర్ ను అందుకున్నారు. ఛత్రపతి రీమేక్ ఫెయిలవడంతో తిరిగి టాలీవుడ్ వచ్చేశారు శ్రీనివాస్. రెండేళ్ల కిందటే మొదలైన టైసన్ నాయుడు తిరిగి టాలీవుడ్ కు వచ్చిన శ్రీనివాస్, భీమ్లానాయక్ ఫేమ్ సాగర్. కె చంద్ర దర్శకత్వంలో టైసన్ నాయుడు అనే సినిమాను అనౌన్స్ చేశారు. మాస్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టైసన్ నాయుడు సినిమా రెండేళ్ల కిందటే సెట్స్ పైకి వెళ్లింది. కానీ ఇప్పటికీ ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు. వివిధ కారణాల వల్ల టైసన్ నాయుడు వాయిదా పడుతూ వస్తుంది. శ్రీనివాస్ ఆ సినిమా తర్వాత మొదలుపెట్టిన సినిమాలు కూడా షూటింగ్ పూర్తై రిలీజయ్యాయి. కానీ టైసన్ నాయుడు రిలీజ్ గురించి మాత్రం ఎలాంటి అప్డేట్ ఇవ్వడం లేదు మేకర్స్. ఈ నేపథ్యంలోనే రీసెంట్ గా కిష్కింధపురి ప్రమోషన్స్ లో భాగంగా మీడియ ముందుకొచ్చిన శ్రీనివాస్‌కు టైసన్ నాయుడు రిలీజ్ కు సంబంధించిన ప్రశ్న ఎదురైంది. టైసన్ నాయుడు సినిమా తర్వాత మొదలైన మూవీస్ కూడా రిలీజవుతున్నాయి కానీ దాని పరిస్థితేంటని అడిగారు. డిసెంబర్ లో టైసన్ నాయుడు ఆ ప్రశ్నకు శ్రీనివాస్ స్పందించి సమాధానమిచ్చారు. టైసన్ నాయుడు షూటింగ్ పూర్తైందని, సినిమాను డిసెంబర్ లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని చెప్పారు కానీ రిలీజ్ ఎందుకింత డిలే అయిందనే విషయాన్ని మాత్రం దాటేశారు. ప్రగ్యా జైస్వాల్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న టైసన్ నాయుడు చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

# కుర్రపిల్ల ఏమైపోయిందబ్బా?



హీరోయిన్‌కి అందం అనేది మొదటి క్వాలిఫికేషన్ .. అందానికి ఇవ్వవలసిన మార్కులు ఇచ్చేయగా ఆ తరువాత అడుగుబొడుగునా ఏవైనా మిగిలితే అప్పుడు అభినయానికి ఇవ్వొచ్చని ప్రేక్షకులు భావిస్తూ ఉంటారు. అందాన్ని తెచ్చిపెట్టలేం .. అభినయమంటే ఎలాగోలా నేర్పించుకోవచ్చుననే దర్శక నిర్మాతలు భావిస్తుంటారు. అందువలన అందగత్తెలను మాత్రమే కథానాయికలుగా ఎంపిక చేస్తుంటారు. ఒక్కో కథానాయికలో ఒక్కో ప్రత్యేక ఆకర్షణ కనిపిస్తూ ఉంటుంది. అలా అత్యంత ఆకర్షణీయమైన కళ్లు కలిగిన నాయికగా కేథరిన్ కనిపిస్తుంది.కేథరిన్ కళ్లు మకరందం నింపుకున్న మత్తుపాత్రల్లా ఉంటాయి .. కుర్రాళ్ల గుండె కోట్లను కూల్చేసి మందుపాత్రల్లా ఉంటాయి. పూలు – పాలు కలిపిచేసినట్టుగా కనిపించే ఈ అమ్మాయి 'ఇద్దరమ్మాయిలతో' సినిమాతో తన ఉనికిని చాటుకుంది. ఆ తరువాత కొన్ని సినిమాలు చేసినప్పటికీ వాటిలో 'సరైనోడు' .. 'నేనేరాజు నేనేమంత్రి' సినిమాలు మాత్రమే ఆమెకి మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. ఆ తరువాత 'వరల్డ్ ఫేమస్ లవర్' సినిమాలోను చాలా గ్లామరస్ గా మెరిసింది. ఆ సినిమా పరాజయంపాలు కావడం వలన న్ ఎ్ ా జ ం గా నే వెనుకబడిపోయింది.నెలవంకకైనా వంకబెట్టవచ్చునేమోగానీ గ్లామర్ పరంగా కేథరిన్ కి వంకబెట్టలేం. ఇక కోపం వచ్చినప్పుడు హీరోతో ఐ హేట్ యు అని చెప్పేసి ఏడవడానికీ ప్రేమ ముంచుకొచ్చినప్పుడు ఐ లవ్యూ అని చెప్పేసి అల్లుకుపోయే యాక్షన్ ఆమె ఈజీగా చేయగలదు.

# అరుంధతికి మించి..



ఘాటి సినిమాలో శీలావతి క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి పాత్రలో నేను ఇప్పటివరకు నటించలేదు.. ఈ పాత్రలో ఎన్నో అద్భుతమైన షేడ్స్ ఉన్నాయి. %దీఎ: ఎబజూఖఎఱ ణవంఎ ఎ 4 ూవజూ 2025 12:43 ూవీ ూష్ట్రుతీవ%: చాలా రోజుల తర్వాత అనుష్క, క్రిష్ జాగర్లమూడి డైరెక్షన్లో రాబోతున్న ఘాటి మూవీతో మన ముందుకు రాబోతోంది.. ఈ సినిమా సెప్టెంబర్ 5న అంటే మరి కొద్ది గంటల్లో విడుదలకు సిద్ధంగా ఉండడంతో సినిమాకి సంబంధించి ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు అనుష్క శెట్టి.తాజాగా విలేకరుల సమావేశంలో ఎన్నో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు అనుష్క. అలాగే ఘాటి మూవీలో చేసిన శీలావతి పాత్ర నా సినీ కెరియర్ లో ఎప్పటికీ గుర్తిండిపోతుందని,ఘాటి మూవీని థియేటర్లో చూసే ప్రేక్షకులకు గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది అంటూ అనుష్కశెట్టి చెప్పుకొచ్చింది.. %గూశ్రీంశీ =ఝుఎ% – ఓజీ విలన్ కోసం సుజీత్ రీసెర్చ్ అదుర్స్ యాక్షన్ అడ్వెంచరస్ జానర్లో వస్తున్న ఘాటి లాంటి మూవీ చేయడం మీకెలా అనిపిస్తుంది.? ఘాటి సినిమాలో శీలావతి క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి పాత్రలో నేను ఇప్పటివరకు నటించలేదు.. ఈ పాత్రలో ఎన్నో అద్భుతమైన షేడ్స్ ఉన్నాయి. ఈ సినిమా కోసం నా కంఫర్ట్ జోన్ కూడా దాటేసాను. నేను ఇప్పటివరకు అరుంధతి, బాహుబలి,రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాల్లో పవర్ ఫుల్ రోల్స్ చేశాను. వీటిలాగే ఘాటి మూవీలో శీలావతి క్యారెక్టర్ కూడా ఉంటుంది.. ఒక మహిళ సింపుల్ గా కనిపిస్తున్నప్పటికీ పరిస్థితుల ప్రభావం వల్ల ఒక బలమైన పిల్లర్ లాగా నిలబడుతుంది.. మహిళల్లో ఉండే గొప్ప క్వాలిటీ ఇదే.. క్రిష్ గారు నాకు శీలావతి అనే పవర్ఫుల్ రోల్ ఇచ్చారు. %గూశ్రీంశీ =ఝుఎ% – మన్మధుడికే నో చెప్పిన హీరోయిన్! ఘాటి స్టోరీ వినగానే మీ రియాక్షన్.? డైరెక్టర్ క్రిష్ గారు..రైటర్ శ్రీనివాస్ గారు.. ఈ సినిమా స్టోరీ చెప్పినప్పుడు అందులో ఉండే కల్చర్ నన్ను అట్రాక్ట్ చేయడమే కాకుండా ఆసక్తిగా అనిపించింది. అలాగే లొకేషన్స్ కి వెళ్లి చూసిన తర్వాత నేను కొత్త కల్చర్ ని,విజువల్స్ ని ఆడియన్స్ కి చూపించబోతున్నాను. కొత్త క్యారెక్టర్ లో నటించబోతున్నాననే ఎక్సైట్మెంట్ మరింత పెరిగింది. వేదం మూవీలా ఘాటి అంచనాలను అందుకుంటుందా.? వేదం మూవీలో నేను సరోజ పాత్రలో నటించా. ఈ సినిమాకి కొనసాగింపుగానే మరో మూవీ కూడా చేద్దాం అనుకున్నాం. కానీ ఆర్గానిక్ గా వేరే ఏదైనా స్టోరీ ఉంటే బాగుందని వెయిట్ చేసాం.. ఆ టైంలోనే క్రిష్ గారు నాకు ఘాటి మూవీ స్టోరీ చెప్పారు.. క్రిష్ గారు నాకు ప్రతిసారి అద్భుతమైన పాత్రలు ఇస్తున్నారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు.. ఘాటి మూవీలో చేసే శీలావతి పాత్ర నా ఫిల్మోగ్రఫీలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.